www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 21.6.2024 | తెలంగాణ ప్రాంతీయం

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

కోదాడ,జూన్ 20 (నినాదం న్యూస్): అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం మునగాల మండలం నుండి పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. బరాకత్ గూడెం బిఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల ఇంద్రా రెడ్డి , దొంతి రెడ్డి రామ నర్సిరెడ్డి , ముది రెడ్డి కనిక రెడ్డి, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామెల్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రణబోతు వీరారెడ్డి గారు, చేగొండి శ్రీనివాస్ యాదవ్, అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి, గోవింద రామారావు, షేక్ పాషా, పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి

మంథని జూన్ 20(నినాదం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి అన్నారు.మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ లో నిర్వహించిన నేషనల్ మీమ్స్ మెరిట్ స్కాలర్షిప్ ప్రతిభ పరీక్షలో మంథని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విక్రాంత్ , తేజ శ్రీ విజయం సాధించాగా వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుందని ఆన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉత్తమ విద్యను అందిస్తున్నామనీ, మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం 8 వతరగతిలో ఎస్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్షిప్ పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధిస్తున్నారని అన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలను ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకు కేంద్ర ప్రభుత్యం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపీపీ కొండ శంకర్, కౌన్సిలర్ వికె రవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలుపెరగని ప్రజా సేవకుడు.. మా ఉత్తం : కాలే సామేలు

మునగాల, జూన్ 20 (నినాదం న్యూస్): మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే సామేలు, కార్యకర్తల ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాలే సామేలు మాట్లాడుతూ... అలుపెరగని యోధుడు ఉత్తమ నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి అని అప్పుడు. ఇప్పుడు. ఎల్లప్పుడూ,అను నిత్యం ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డికి నా గ్రామం తరపున, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాని, 1994 లో రాష్ట్ర రాజకీయాలలో అడుగు పెట్టినది మొదలు, మూడు దశాబ్దాలుగా ప్రజలతో మమేకమైన రాజీ లేని రాజకీయ యోధుదని.. ఉత్తం దంపతులు కోదాడ, హుజూర్ నగర్ వర్గాలను తమ రెండు కళ్ళుగా, నియోజకవర్గ ప్రజలనే తమ పిల్లలుగా భావిస్తూ తమ జీవితాలను ప్రజాసేవకు అంకితం చేస్తున్నారని,
ఆనాడు దేశ సరిహద్దుల్లో సైనికుడిగా దేశ రక్షణకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి అనంతరం ఈనాడు నాయకుడిగా ప్రజాక్షేత్రంలో..తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన కెప్టెన్ ఉత్తమ్ కి సెల్యూట్..!! మా కోదాడ, హుజూర్నగర్ నియోజక వర్గాలు చల్లగా సుభిక్షంగా ఉండాలంటే మొత్తం దంపతులు చిరకాలం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఉత్తం అభిమానులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విరాళం అందజేత



భీమదేవరపల్లి జూన్ 20 (నినాదం న్యూస్): జూన్ 23న భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుండగా, విగ్రహావిష్కరణకు 20వేల విరాళం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి భీమదేవరపల్లి మండలం లోని గాంధీనగర్ గ్రామంలో నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గజ్జల సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదరి రవీందర్ యూత్ కాంగ్రెస్ ముల్కనూర్ అధ్యక్షుడు గుడికందుల రాజు పోన్నాలా అశోక్ రవీందర్ రెడ్డి అంబేద్కర్ సంఘ నాయకులు తాళ్ళపెళ్ళి ఐలయ్య తూముల సదానందం తూముల శ్రీకాంత్ తాళ్ళపెల్లి రాజయ్య కు అందచేసారు.

ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పై అంగన్వాడీలకు శిక్షణ

భీమదేవరపల్లి జూన్ 20(నినాదం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను, ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఐసిడిఎస్ కార్యాలయంలో గురువారం అంగన్వాడి టీచర్లకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ స్వరూప ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ భీమదేవరపల్లి ప్రాజెక్టు పరిధిలో ఉన్న 35 మంది అంగన్వాడీ టీచర్లకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పై మూడు రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను సమర్థవంతంగా నిర్వహించడానికి అంగన్వాడీ టీచర్ల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ డిసి సుమలత, సూపర్వైజర్లు సుశీల, శిరీష, ప్రసూన, కల్పన, పద్మ, అనిత, రేణుక, సుజాత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

వంగర వైద్యుల ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ కార్యక్రమం

భీమదేవరపల్లి జూన్ 20 (నినాదం న్యూస్) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆధ్వర్యంలో గురువారం రోజు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా భీమదేవరపల్లి లోని హైస్కూల్లో నులిపురుగు నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ భోజనం చేసే ముందు ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని వైద్యులు తెలిపారు. దీనితోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజనం చేసే ముందు సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని తెలిపారు. వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాలలో వైద్య సిబ్బంది విద్యార్థులకు ఈ మాత్రలు వేసినట్టు తెలిపారు. ఏదైనా ఇతర కారణాలవల్ల ఎవరైనా పిల్లలు మాత్రలు వేసుకోకపోయి ఉంటే ఈ నెల మ్యాప్ అఫ్ డే రోజున 27న పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత జెడ్పిటిసి వంగ రవీందర్, తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, వైద్యులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, కేఎల్ఎన్ స్వామి, ఎం స్వరూప, శ్యామల, ఎస్ స్వరూప పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, ప్రదీప్ సుధారాణి, స్టాలిన్, ఎల్లయ్య, రామకృష్ణారెడ్డి, మోహన్ సమ్మిరెడ్డి ఉమా, దుర్గయ్య పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మాధవరం,రేపాలలో డి వార్మింగ్ డే నిర్వహణ

మునగాల,జూన్ 20 (నినాదం న్యూస్): జాతీయ నులిపురుగుల దినోత్సవం (డి వార్మింగ్ డే) ను మునగాల మండల పరిధిలోని మాధవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించారు. పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్(ఎం. ఎల్. హెచ్.పి) వి శిరీష మాట్లాడుతూ...పేగుల్లో నులిపురుగుల వల్ల పిల్లలు ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడుతున్నారని, వీటిని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం రెండుసార్లుజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పాటించడం వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే, సాధారణంగా పరాన్నజీవి పేగు పురుగులుగా పిలవబడే నేల-ప్రసార హెల్మిన్త్స్ (ఎస్టిహెచ్) వ్యాప్తిని పిల్లలు మరియు యుక్తవయస్సులో తగ్గించడం అని ఆమె చెప్పారు.నులిపురుగుల నివారణ దినోత్సవం రోజున జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. జూన్ 20 న నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోని వారికి జూన్ 27 న అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%ల్లో స్కూల్ హెడ్ మాస్టర్ నవీన్ రెడ్డి,శారద, ఏఎన్ఎం శాంతమ్మ, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ లింగయ్య,ఆశ వర్కర్ కుంభం లక్ష్మి, మేడమ్ రమణ, అంగన్వాడి సెంటర్ టీచర్స్ అనితా, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

మునగాల,జూన్ 20 (నినాదం న్యూస్): మునగాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి గురుమూర్తి జన్మదినం సందర్భంగా... మండల పరిధిలోని గణపవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి, పిల్లల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పాఠశాలకు ఫర్నిచర్ (ఆఫీస్ టేబుల్,చైర్) మరియు విద్యార్థులకు నోట్ పుస్తకాలు , స్టేషనరీ అందించి మిఠాయిలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ.... వాసవి క్లబ్ వారి సేవలు మరువలేవని, మున్ముందు రోజుల్లో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలతో వాసవి క్లబ్ సభ్యులు ముందుకు వెళ్లాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి గ్రామానికి ,తల్లి తండ్రులకు పేరు తెచ్చుకోవాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో వంగవేటి వెంకట గురుమూర్తి, మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్,పి వి డి ప్రసాద్, జిగిని ప్రసాద్,భరత్ , షేక్ రమేష్ ,చిల్లంచర్ల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు తల్లాడ ఉపేందర్,ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇస్మాయిల్

పేదల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి: మిద్దెల జితేందర్



ఎల్బీనగర్, నినాదం ప్రతినిధి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో సయ్యద్ ఇస్మాయిల్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలకు మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, వారి కుట్రలను తిప్పికొట్టడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలకు వివరించి వారిని చైతన్యవంతులను చేసేందుకు సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు.

సేవాదళ్‌ను బలోపేతం చేస్తా : సయ్యద్ ఇస్మాయిల్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నూతనంగా నియమితులైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని, సేవాదళ్ ను బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. తనను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కు, సీఎం రేవంత్ రెడ్డి, ఇతరులకు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.

ఖైరతాబాద్ గణేష్ ఉత్సవకమిటీ రాజ్ కుమార్‌కు అండగా మానవ హక్కుల నాయకులు

అల్వాల్, జూన్ 20 (నినాదం న్యూస్): ఖైరతాబాద్ గణేష్ ఉత్సవకమిటీ నాయకుడు రాజ్ కుమార్ కు బెదిరింపు కాల్స్ తో వేధిస్తున్న విషయం తెలుసుకున్న మానవ హక్కుల మేధ్చల్-మల్కాజిగిరి చీఫ్- డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్, సెక్రటరీ- రితీష్ రాజ్ వజ్రం, పోషకుడు వి-నరహరి రావు, న్యాయ సలహాదారు- కరుణాకర్, సలహాదారు- వి వి నర్సింగ్ రాజ్, సంయుక్త కార్యదర్శి- గజానంద్, రాజ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ- రాహుల్, కార్యాలయ కార్యదర్శి- దుర్గా, %ఎ%. నిహారిక, రిపోర్టింగ్ అధికారి- అభిలాష్, ప్రచార అధికారి- హరీష్, శరణ్ తదితరులు స్పందించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని తెలియచేయడం జరిగింది. దినిని మానవ హక్కుల ఉల్లంఘన గా బవిస్తు, గణేష్ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ కు అండగా నిలుస్తాం అని మీడియా ద్వారా తెలిపారు. స్థానిక పోలీస్ లు వెంటానే ఫిర్యాదు తీస్కోని విచారణ చేయలని డాక్టర్ ప్రదీప్ మీడియా సమావేశం లో తేలిపారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి జూన్ 20 (నినాదం న్యూస్) : హుస్నాబాద్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు వెనుకబడిన ప్రాంతమైన నియోజకవర్గంలోని మండలాలను అభివృద్ధి చేయాలని ధర్మసమాజ్ పార్టీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకురి రాజు అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం లో పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ఈ ప్రాంత యువకులు ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్రమంత్రి బండి సంజయ్ ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించి పరిశ్రమలు స్థాపించడంతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.

కనీ.. పెంచేది తల్లిదండ్రులైతే జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయులు

బొడిగం అంజమ్మ పదవి విరమణ అభినందన సభ

అల్వాల్, జూన్ 20 (నినాదం న్యూస్) : అల్వాల్ మండల పరిధి కౌకూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని బొడిగం అంజమ్మ పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు, తోటి ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై అంజమ్మను ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ నేతలు మాట్లాడుతూ విద్యార్థులను కని.. పెంచేది తల్లిదండ్రులైతే జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయులని ఉపాధ్యాయ నేతలు పేర్కొన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. అంజమ్మ ఒక ఉపాధ్యాయురాలుగా చేస్తూ సామాజికంగా పేద విద్యార్థులకు ఎంతగానో తోడ్పాటు అందించారని, పలు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజులను సైతం కట్టి అర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. అంతేకాకుండా కొన్ని సందర్భాలలో విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంచి పెడుతూ సంతోషంగా గడిపే వారన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన వారికి, ఉత్తమ, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మేధ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, గారు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, అల్వాల్ మండల శాఖ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి కైలాస పతి, జడ్.పి.హెచ్.ఎస్ కౌకూర్ పాఠశాల జిహెచ్ఎం మురళి కృష్ణ మూర్తి, కాంప్లెక్స్ జిహెచ్ఎం జ్యోతి రెడ్డి, జడ్పిహెచ్ఎస్ యాప్రాల్ జిహెచ్ఎం మనోహర్, కౌకూర్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం భారతి, జయమ్మ, గాయత్రి, గోవర్ధన్, ఉపాధ్యాయురాలు అంజమ్మ కుటుంబ సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలను పంపిణీ చేసిన ఎంపీపీ

ధర్మారం జూన్ 20 (నినాదం న్యూస్): గురువారం రోజు మండల స్థాయిలో జాతీయ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం స్థానిక ధర్మారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి నులిపురుగుల నివారణ మాత్రలను పిల్లలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ సుస్మిత మరియు పి హెచ్ ఎన్ విజయ లలిత, సూపర్వైజర్ జయ, మండల విద్యాధికారిని ఛాయాదేవి, మలేరియా నోడల్ పర్సన్ దామోదర మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచరణ జరిపించాలి

బాధ్యులను కఠినంగా శిక్షించాలి, విద్యార్థులకు న్యాయం చేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్) నీట్ పరీక్షలో జరిగిన అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ అత్యున్నతమైన వైద్య విద్య నీట్ పరీక్షలో అవకతవకలు జరగడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో పరీక్ష పత్రం లీక్ చేసి ఒక్కో విద్యార్థి దగ్గర 40 నుంచి 50 లక్షలు తీసుకొని పేపర్ లీక్ చేయడం సిగ్గుచేటు అన్నారు. నీటిలో జరిగిన అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని బాధితులను కఠినంగా శిక్షించి, మరోసారి లీకేజీ లేకుండా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. 2013 సంవత్సరానికి ముందున్న మాదిరిగానే ఆయా రాష్ట్రాలు వైద్య విద్య పరీక్షలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని, లోబ భూయిష్టంగా, నిర్లక్ష్యంగా పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్ టిఎ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అవినీతి అక్రమాలపై నరేంద్ర మోడీ పెదవి విప్పకపోవడం సిగ్గుచేటనిఅన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి స్పందించకపోవడం హాస్యాస్పద మన్నారు. దేశం కోసం,ధర్మం కోసం అని నీతులు చెప్పే బిజెపి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని దుయ్యబట్టారు. పరీక్షలు నిర్వహించిన పది రోజుల్లోగాకి విడుదల చేయాలని, విద్యార్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని, ఫలితాలను ప్రకటించాలని అందుకు విరుద్ధంగా నెల రోజులైనాకి

విడుదల చేయకుండా, ఎన్నికల ఫలితాల రోజునే నీట్ ఫలితాలను ప్రకటించడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. మునుపెన్నడూ లేని రీతిలో మొదటి ర్యాంకు 69 మందికి రావడం, అది కూడా ఒకే సెంటర్లో 8 మందికి మొదటి ర్యాంకు రావడం ఏంటని? బీహార్, గుజరాత్,హర్యానా రాష్ట్రాలలో పేపర్ లీక్ చేయడం చూస్తే కేంద్ర ప్రభుత్వం హస్త ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందని అన్నారు. సుప్రీంకోర్టు వైద్య విద్యలో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వంపై, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సీరియస్ గా మందలించిందని, ఏమాత్రం పొరపాటు జరిగిన సహించేది లేదని హెచ్చరించిందని అన్నారు. పరీక్ష గత మంగళవారం రోజున జరిగిన యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియమాకం కోసం జరిగిన నీట్ పరీక్షలు కూడా లీకేజీ కా వాటిని, సరైన ఆధారాలు లభించడం కేంద్ర విద్యా శాఖ నీట్ రద్దు చేయడం చూస్తే కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే సెట్టింగ్ చేర్చితో న్యాయ విచారణ జరిపించి 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం,గీట్ల ముకుందరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్,జి.రాజేశం,డి . నరేష్, నాయకులు తిప్పారపు సురేష్, జి.తిరుపతి, గజ్జల శ్రీకాంత్,పుల్లెల మల్లయ్య, రాయికంటి శ్రీనివాస్,వరాల రవికుమార్, కాల్వ సురేష్, గాజుల కనకరాజు, గాలి పెల్లి స్వరూప,రఘు రోహిత్,బోగేష్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు సమిష్టిగా కృషి చేయాలి.!జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్) నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం భట్ తో కలిసి కలెక్టర్ నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు జిల్లాలో 1,73,494 మంది ఉన్నారని అన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలతో పాటు బడిబయట ఉన్న పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చెప్పులు లేకుండా నడువడం, మట్టిలో ఆడటం, చాక్ పీసులు, బలపాలు, మట్టి తినడం వల్ల పిల్లల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని, ఇవి పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని, ఫలితంగా పిల్లల్లో రోగ నిరోధక శక్తి లోపించి ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం వల్ల నులిపురుగులు పిల్లల శరీరం నుంచి బయటకు పోతాయన్నారు. నులిపురుగుల నివారణకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, పండ్లను, కూరగాయలను నీటితో కడిగిన తరువాతనే ఉపయోగించడం, తరచూ చేతులను శుభ్రం చేసుకోవడం వంటివి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించారు. ఇష్టంతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాలను

చేరుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలో పెంచుతున్న గంజాయి మొక్కల స్వాధీనం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కెకె 5 ఫిల్టర్ బెడ్ ఏరియాకు చెందిన కస్తూరి లింగయ్య అనే వ్యక్తి ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈ తనిఖీలలో ఇంటి ఆవరణలో సుమారు13గంజాయి మొక్కలు లభించగా వాటిని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్): నీట్ పరీక్ష రద్దు చేయాలని కోరుతు బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు గురువారం బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగజేసుకుని సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈట రాకేష్,సబ్బని అరుణ్,ప్రణీత్,అరవింద్,అరుణ్ ప్రసాద్, కుషల్, సురేష్, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన మందుల పంపిణీ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం1వ వార్డు కౌన్సిలర్ సూరం సంగీత గురువారం బస్తీలోని చిన్నారులకు నులి పురుగుల మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఏడాది వయసు నుండి19సంవత్సరాలలోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణ కోసం అల్బండజోల్ మాత్రలు వేసుకోవడం మంచిదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాధాబాయి,ఎఎన్ఎం రుబియా బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారు : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 20:-(నినాదం న్యూస్): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతగా ఉంటేనే వారు చదువులో కూడా ముందుకు వెళ్లగలరని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ కేస రవి, పిహెచ్సి ల వైద్యాధికారులు డాక్టర్ ఎస్కే. మోయిద్, డాక్టర్ నిపుణ్, సంజయ్, సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, హెచ్ఈఓ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఈదులగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంగన్వాడి సెంటర్లలో నులిపురుగుల టాబ్లెట్స్ పంపిణీ చేశారు. టాబ్లెట్స్ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు కౌన్సిలర్ పిల్లల పిల్లలకు వేశారు. నులిపురుగుల టాబ్లెట్స్ గురించి పిల్లలతో మాట్లాడినారు కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ చల్ల నాగమ్మ, వెంకన్న, 16వ వార్డు కౌన్సిలర్ బండి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం అబిదా బేగం అంగన్వాడి టీచర్ బొందు పార్వతి, ఆశా వర్కర్లు నవ్య, స్రవంతి, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

ఎన్టిపను రద్దు చేయాలి: సిపిఎం పార్టీ డిమాండ్

కాటారం జూన్ 20 నినాదం జిల్లా : నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ దోషులను శిక్షించి 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆతుకూరి శ్రీకాంత్, ఆకుదారి రమేష్, గడప శేఖర్, వంగాల విజయ లక్ష్మి, నవీన్, మల్లేశ్వరి, మాట్లాడుతూ ఎన్ టి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ తీరుపై కేంద్ర ప్రభుత్వం 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడేశారని అన్నారు. ఓవైపు మార్కుల గందరగోళం, మరోవైపు పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని అన్నారు. పేపర్ లీకేజీలు చేస్తున్న వారిపై విచారణ చేపట్టి దోషులను తక్షణమే శిక్షించాలని కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందని అన్నారు. కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల కల ఆశలపై గందరగోళంగా మారింది అని అన్నారు. నీట్ పరీక్ష వ్యవహారం నీళ్లు చల్లినట్టుగా ఉందని మండిపడ్డారు. బీహార్ గుజరాత్ లో పేపర్ లీకేజీ అంటూన్న వార్త ప్రసారాలు అవుతున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎప్పుడు లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మంది కి ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందా అని అన్నారు ఒకే సెంటర్లో ఎంతమంది విద్యార్థులు పెద్ద మొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ఈ ఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, గట్టయ్య, ధనుంజయ్య, స్వరూప, రాజేందర్, కోమల, శారద ఆఫ్సానా. తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ మునవర్ కి డాక్టరేట్

వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్): కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న షేక్ మునవర్ కి చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ డిగ్రీని పొందారని, గురువార%శీ% విడుదల చేసిన ప్రెస్ నోట్లో కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ మునవర్ పిహెచ్డి పరిశోధనల థీసిస్ను డీప్ లెర్నింగ్ మోడల్స్ యూజింగ్ కార్డియోవాస్క్యులర్ డిజార్డర్స్ రిస్క్ ప్రిడిక్షన్ సమర్పించారని తెలిపారు. అతను డాక్టర్ ఎ గీత, ప్రొఫెసర్ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం, ఇంజనీరింగ్, టెక్నాలజీ ఫ్యాకల్టీ, అన్నామలై విశ్వవిద్యాలయం, చిదంబరం,డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్ హెడ్, సి ఎస్ ఈ (డేటా సైన్స్), సి ఎం ఆర్ టెక్నికల్ క్యాంపస్, హైదరాబాద్ యొక్క సంయుక్త పర్యవేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తన పరిశోధనలో షేక్ మునవర్ గుండె లయ రుగ్మతల నిర్ధారణ, చికిత్సలో అరిథ్మియా వర్గీకరణ కీలకమైన పని అని తెలిపారు. ఈసిజి సిగ్నల్లను వివిధ అరిథ్మియా వర్గాలుగా ఖచ్చితంగా వర్గీకరించడం తన పరిశోధన లక్ష్యం. ఆటోమేటెడ్ అరిథ్మియా వర్గీకరణ ఈసిజి సిగ్నల్స్ యొక్క మాన్యువల్ విశ్లేషణ అవసరాన్ని తొలగించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా ఇది ఎక్కువ సమయం తో కూడుకున్నది, ఖరీదైనది కావచ్చు. ఇట్టి సమస్యను అధిగ మించడానికి గాను, వైద్యులు, ఇతర ఆరోగ్య సంరక్షణ ప్రదాతల పనిభారాన్ని తగ్గిస్తుంది తద్వారా వారు ఇతర పనులపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది అని తన పరిశోధన లో తేలింది. ఇంకా వైద్య రంగంలో మొత్తం సామర్థ్యం, ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. ఈ విశేషమైన పరిశోధన పని మొత్తం, ప్రతిపాదిత పని స్వయం సన్చాలక అరిథ్మియా వర్గీకరణలో ఉన్న పద్ధతులను అధిగమించింది. పరిశోధనా ప్రయాణంలో షేక్ మునవర్ ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలలో మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం పి, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, ఫార్మర్ హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి సంయుక్తంగా అడ్వాన్స్డ్ ఇమేజ్ ప్రాసెసింగ్, మిచిన్ లెర్నింగ్ రంగంలో మరింత అన్వయించదగిన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు షేక్ మునవర్ ని శుభాకాక్షలతో అభినందించారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

వీణవంక మండలం మామిడాలపల్లిలో ఘటన

జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) : వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన సింగరవేన తిరుపతి (33) అనే యువకుడు మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య రక్షిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మామిడాల పల్లి గ్రామానికి చెందిన తిరుపతి గ్రామంలో హార్వెస్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని పద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఈనెల 15వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య కు ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు తిరుపతిని కరీంనగర్ లోని ఒమేగా హాస్పిటల్ కి తరలించి చికిత్స చేయిస్తుండగా గురువారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో ఆయన మృతి చెందినట్లు మృతుడి భార్య రక్షిత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

హాజరుకానున్న టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు

జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ నూతన జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం (తేదీ తేదీ 22.06.2024) శనివారం రోజున ప్రారంభిస్తున్నామని ఈ యొక్క ప్రారంభోత్సవానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, మామిడి సోమయ్య, బసవ పున్నయ్య, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, అన్ని రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు నాయకులు హాజరవుతున్నారని హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు యోహాన్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని భవిష్యత్తులో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా నూతన కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే దిశగా ఈ యొక్క కార్యాలయం ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే టిడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి నియోజకవర్గంలోని జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

బస్టాండ్‌లో షాపును ఢీ కొట్టిన బస్సు

ధ్వంసమైన షాపు.. లక్ష నష్టం..

సుల్తానాబాద్ , జూన్ 20 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం అ ర్ధరాత్రి ప్లాట్ ఫామ్ పైకి బస్సు ఎక్కి షాపును ఢీ కొట్టడంతో కూల్ డ్రింక్ షాపు పూర్తిగా ధ్వంసం అయింది. గోదావరి ఖని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా వేగంగా వచ్చి షాపును ఢీ కొట్టడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయ భ్రాంతులకు గురయ్యారు,స్వల్ప గాయాలతో ప్రయాణికులు బయట పడ్డారు. కాగా షాప్ లో ఉన్న ఫ్రిజు తోపాటు కూల్ డ్రింక్స్ బాటిల్స్, వా టర్ బాటిల్స్, షాపు పూర్తిగా ధ్వంసం అవటంతో లక్ష రూపాయల వరకు నష్టం వాటిలిందని షాప్ చిరు వ్యాపారి ప్రకాష్ తెలిపారు. తరచూ బ స్టాండ్ వద్ద ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రయాణికులు భయపడుతున్నారు. ప్రమాదాల నివారణకు ఆర్టీసీ అధి కారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బుచ్చిలింగం సేవలు చిరస్మరణీయం

కాగజ్ నగర్ జూన్ 20 (నినాదం న్యూస్): అదిలాబాద్ పార్లమెంటు కాగజ్నగర్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ శ్రీ గుల్లపల్లి బుచ్చిలింగం ఐదవ వర్ధంతి గురువారం నిర్వహించారు . ఈ సందర్భంగా బుచ్చిలింగం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుల్లపల్లి ఆనంద్. అనంతరం కాగజ్నగర్ పద్మశాలి సంఘ భవనంలో కుల సోదరులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి, విజయ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుచ్చిలింగం గారు క్రమశిక్షణతో నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడిన మహా వ్యక్తి అని ఆయన చిన్న వయసులోనే కాగజ్నగర్ మున్సిపల్ చైర్మన్ గా పదవి చేపట్టి కాగజ్నగర్ అభివృద్ధి కి కృషి చేశారని. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ అభిమానిగా మొదలుకొని కార్యకర్త నుండి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా , రాష్ట్ర కార్యక్రమాల కమిటీ చైర్మన్గా పార్టీకి అంకితభావంతో పార్టీ బలోపేతం కోసం తను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పెరుగు ఆత్మరం చల్లూరి శంకర్ ఎల్ మధుకర్ రామచందర్ గారు చిన్ననాటి మిత్రులు కమల్ కిషోర్ బంగ్ మురళీధర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు నాగేశ్వరరావు , మల్లయ్య మహిళా నాయకురాలు గుల్లపల్లి లావణ్య , సౌభాగ్య లక్ష్మి తదితరు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

బెల్లంపల్లిలోని సింగరేణి క్వార్టర్లకు విద్యుత్ సరఫరా చేయాలి

మందమర్రి జిఎంను కోరిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్): బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి పట్టణంలో గల బెల్లంపల్లి బస్తీ,బూడిదగడ్డ బస్తీ,కన్నాల బస్తీ,టేకుల బస్తీ,పోస్ట్ ఆఫీస్ బస్తీ,24డీప్ ఏరియా,హనుమాన్ బస్తీ,నంబర్ 2ఇంక్లైన్,సుభాష్ నగర్,65డీప్ శాంతిఖని బస్తీలలో సింగరేణి యాజమాన్యం సంస్థ విద్యుత్ సరఫరా కొనసాగించాలని మందమర్రి ఏరియా జిఎం మనోహర్ ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. సింగరేణి సంస్థలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందించి నివాసం ఉంటున్న స్థానిక ఎస్ ఆర్ టి క్వార్టర్ లలో నివసించే కార్మిక,కార్మికేతర కుటుంబాలు ఇక్కడే నివసిస్తున్నారని అలాంటి వారికి విద్యుత్ సరఫరా నిలిపి వేయవద్దని జిఎం కోరారు. బెల్లంపల్లి ఏరియాలో ఉన్న గనులు మూతబడిన నేపథ్యంలో కొందరు కార్మికులు ఇతర ప్రాంతాలకు వెళ్లి పొగమరి కొందరు కార్మికులు ప్రస్తుతం క్వార్టర్లలో నివసిస్తున్నారని ఇప్పటికే కొన్ని క్వార్టర్లు శిథిలా వస్థకు చేరుకున్నాయని,దీంతో సింగరేణి యాజమాన్యం లీజు కాల పరిమితి కూడా ముగిసిపోవడంతో కొన్ని స్థలాలను ప్రభుత్వానికి అప్పగించిందని,ఈ నేపథ్యంలో కొందరు కార్మికులు కార్మికేతరులు లక్షలు వేచించి మరో ఇల్లు నిర్మించుకోలేక శిథిలావస్థకు చేరుకున్న ఇవే క్వార్టర్ లలో నివసిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇంకా కొంతమందికి మిగిలిన పట్టాలు ఇచ్చే ఆలోచనలో ఉందని ఆయన అన్నారు. ప్రత్యామ్నాయంగా ఇక్కడి నివాసులకు ప్రభుత్వ విద్యుత్ అందే అంత వరకు కరెంట్ సరఫరాను కొన సాగించాలని ఆయన జిఎంను కోరారు. అందుకు జిఎం మనోహర్ సానుకూలంగా స్పందించి విద్యుత్ సరఫరా పరిస్థితులపై సమయంతో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ సమావేశంలో సింగరేణి జెఈ కృష్ణారెడ్డి,ఎఈ హరికృష్ణ బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్మెన్ జక్కుల శ్వేత,కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్,కౌన్సిలర్ బండి ప్రభాకర్,నెలికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.